

# కేసీఆర్ జోలికి వస్తే ఖబడ్దార్

- పీసీ ఘోష్ కమిషన్ నివేదిక కాదు.. అది కాంగ్రెస్ రాసిన 'పీసీసీ స్క్రిప్ట్'
- హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు
- రేవంత్ సర్కార్‌పై మున్సిపల్ వైస్ చైర్మన్ నిప్పులు!

**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్: తెలంగాణ** రాష్ట్ర సాధకుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జోలికి వస్తే ఊరుకునేది లేదని ఆసిఫాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్, రాజంపేట సర్పంచ్ బుర్స పోచయ్య హెచ్చరించారు. గురువారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్ (బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం)లో మండల అధ్యక్షుడు జబరి రవీందర్ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో వారు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాజకీయ డ్రామాలు ఆడుతోందని అహ్మద్ మండిపడ్డారు. పీసీ ఘోష్ కమిషన్ నివేదిక స్వతంత్రమైనది కాదని, అది గాంధీ భవన్ నుంచి వచ్చిన 'పీసీసీ స్క్రిప్ట్' అని హైకోర్టు తీర్పుతో తేలిపోయిందని ఎద్దేవా చేశారు. సహజ న్యాయ సూత్రాలను తుంగలో తొక్కి కేసీఆర్, హరీష్ రావు ప్రతిష్టను దెబ్బతీయాలని చూసిన ప్రభుత్వానికి కోర్టు తీర్పు గట్టి 'చెంపపెట్టు' అని విమర్శించారు. నివేదికలోని ప్రతికూల అంశాలను కోర్టు కొట్టివేయడం బీఆర్ఎస్ నైతిక విజయమని వారు పేర్కొన్నారు. ప్రాజెక్టులను నిర్వీర్యం చేస్తూ, రైతులను గోస పెడుతున్న రేవంత్ రెడ్డి ఇప్పటికైనా తన రాజకీయ అహంకారాన్ని వీడాలని వారు డిమాండ్ చేశారు. రైతాంగానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో రాజంపేట ఉప సర్పంచ్ మామిడి లక్ష్మి, కౌన్సిలర్లు సలాం బిన్ అహ్మద్, నాగజ్యోతి, మాజీ సింగిల్ విండో చైర్మన్ అలి బిన్ అహ్మద్, టౌన్ ప్రెసిడెంట్ అహ్మద్, నాయకులు అన్సార్, నిస్సార్, పొన్నాల నారాయణ, బానోతు బలరాం, సాయి శ్రావణ్, ఇప్ప నాగరాజు, ఎండీ ఖాసీం, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు నేత రహమాన్ బర్త్‌డే సెలబ్రేషన్స్

## జర్నలిస్టు నేతను సత్కరించిన మున్సిపల్ వైస్ చైర్మన్, టీయూడబ్ల్యూజే నాయకులు, ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు

**ఉద్యమ కెరటం,ఆసిఫాబాద్:** తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ఆయనకు ఆసిఫాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్, బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి పూల బొకే ఇచ్చి శాలువాలతో సత్కరించి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు అహ్మద్ బిన్ అబ్దుల్లా, మాజీ వక్ఫ్ బోర్డు డైరక్టర్ సయ్యద్ నిసార్, మాజీ ఏ ఎం సీ డైరక్టర్ ఖాసిం, బీఆర్ఎస్ నాయకులు సయ్యద్ జావిద్ తదితరులు పాల్గొన్నారు.

### టీయూడబ్ల్యూజే బృందం శుభాకాంక్షలు

ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ టౌన్ : ఉద్యమ కెరటం తెలుగు దినపత్రిక ఎడిటర్, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు, జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ మెంబర్ అబ్దుల్ రహమాన్ జన్మదిన వేడుకలు టీయూడబ్ల్యూజే ( ఐ జే యూ) ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ఆయన కార్యాలయంలో టీయూడబ్ల్యూజే ( ఐ జే యూ) జిల్లా నాయకులు పూల బొకే ఇచ్చి శాలువాలతో సత్కరించి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో శిఖరాలు అధిహోరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యుడు ప్రకాష్ గౌడ్, టీయూడబ్ల్యూజే జిల్లా సహాయ కార్యదర్శి రమేష్, జిల్లా నాయకులు అబ్దుల్ హన్నాన్ , మేకల శ్రీనివాస్, సురేష్ చారి, రాధాకృష్ణ చారి, నితీష్ కుమార్ , సయ్యద్ సోజర్ తదితరులు పాల్గొన్నారు.

### జర్నలిస్టు నేతకు జర్నలిస్టుల జన్మదిన శుభాకాంక్షలు

**ఉద్యమ కెరటం , ఆసిఫాబాద్ టౌన్ :** ఉద్యమ కెరటం తెలుగు దినపత్రిక ఎడిటర్, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు, జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ మెంబర్ అబ్దుల్ రహమాన్ జన్మదినం సందర్భంగా వాంకిడి జర్నలిస్టులు గురువారం ఆయనకు పూల బొకే ఇచ్చి శాలువాతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు అబ్దుల్ హన్నన్ , జాడే శ్రీనివాస్, కిషోర్ , తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



అబ్దుల్ రహమాన్‌ను శాలువాతో సన్మానిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు



అబ్దుల్ రహమాన్‌ను శాలువాతో సన్మానిస్తున్న ఆసిఫాబాద్ జర్నలిస్టులు



అబ్దుల్ రహమాన్‌ను శాలువాతో సన్మానిస్తున్న జర్నలిస్టులు

